# మంత్రి సత్య కుమార్ యాదవ్‌ని కలిసిన శాసనసభ్యులు ఉగ్ర

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 17**



కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత, అవసరమైన వైద్య సేవల విస్తరణ, పరికరాల లభ్యత వంటి ప్రజా ఆరోగ్య సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై సమగ్ర నివేదికను సమర్పించి, ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల సంఖ్యను తక్షణం పెంచాలని, అత్యవసర సేవల బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌కు నూతన భవనం కేటాయించినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కు శాసనసభ్యులు ఉగ్ర కృతజ్ఞతలు తెలియజేశారు. శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో పాటు గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎలక్షన్ బాబు తదితరులు ఉన్నారు.

# పెన్ పవర్ ప్రకాశం

## మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో

# వైభవంగా మహా పుష్పయాగం









**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 17**


ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం గ్రామంలోని శ్రీ నారాయణస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి మహా పుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, అరుదైన పుష్పాలతో అర్చకులు శాస్త్రోక్తంగా మహా పుష్పయాగాన్ని నిర్వహించారు ఆలయ అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల నడుమ ఈ పుష్పయాగం భక్తులను ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లింది. ఉత్సవాల్లో భాగంగా ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు సంప్రదాయబద్ధంగా ఆకాశదీపం కార్యక్రమం చేపట్టి ఆలయవీధులు దీపాలతో ఉజ్వలించాయి. యాగం కోసం పలువురు భక్త దాతలు సమకూర్చిన విభిన్న వర్ణాల పుష్పాలు ఆలయ ప్రాంగణాన్ని కనువిందు చేశాయి. వేదపండితులు, ఆలయ అర్చకులు భక్తులకు దివ్య దర్శనం కల్పిస్తూ పుష్పయాగం విశిష్టత గురించి వివరించారు. మహా పుష్పయాగం ను భక్తులు తిలకించారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్తీక మాసం నేపథ్యంలో జరిగే ఈ మహా పుష్పయాగం, భక్తులకు పుణ్యఫలాలు ప్రసాదిస్తుందనే నమ్మకంతో గ్రామ ప్రాంతాలు మరియు వివిధ జిల్లాల నుంచి కూడా భక్తులు ఆసక్తిగా వచ్చి పాల్గొన్నారు. ఆలయ పరిసరాలల్లో భక్తి సందడి నెలకొనగా దీపాల వెలుగులతో ఆలయ ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా భక్తులను ఆకట్టుకున్నాయి మహా పుష్పయాగం కార్యక్రమం పుష్పాలతో వేద పండితులు, ఆలయ పూజారులు శాస్త్రోక్తంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఆలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# శైవాలయాలకు పోటెత్తిన భక్తులు

## చివరి సోమవారం కావటంతో

## కార్తీక దీపాలు వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్న భక్తులు







**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 17**

కార్తీక మాసంలో చివరి సోమవారం నాడు గిద్దలూరు, పరిసర ప్రాంతాల్లోని శైవ ఆలయాన్ని భక్తుల తో పోటెత్తాయి. శివ నామస్మరణతో నలమల్ల గిరులు మార్మోగాయి. మహిళలు కార్తీక దీపాలు ఆలయప్రాంగణాల్లో వెలిగిచటంతో ఆలయాలు దేదీప్యమానంగా వెలుగొం దాయి. ప్రతి శివాలయంలో వేకువఝా మునుంచే శివునికి అభిషేకాలు నిర్వ హించారు. అర్చకులు నమకం, చమకం తో రుద్రాభిషేకం చేస్తుండగా భక్తులు తన్మయత్వం లో మునిగిపోయారు. ఆయా ఆలయాల్లో అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. పట్టణంలో ని శ్రీ పాతాలనాగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అట్లే గిద్దలూరు సమీపంలోని పాపులీడు, కె ఎస్ పల్లి లో భీమ లింగేశ్వర స్వామి ఆలయం, సోమిదేవిపల్లి సమీపంలో సిద్ధిభైర్వేశ్వర ఆలయం, సురబెస్వర కోన, ముక్తేశ్వరం, తదితర ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.

## త్రిపురాంతకేశ్వరి అమ్మవారి ఆలయంలో కందుల ప్రత్యేక పూజలు





**మార్కాపురం ఆర్.సి ఇంచార్జి పెన్ పవర్ నవంబర్ 17**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా త్రిపురాంతకములోని ప్రసిద్ధ త్రిపురాంతకేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని దేవస్థానం అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ పూజా కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ వెంకటరెడ్డి, కందుల రాజశేఖర్ లతో పాటు అయ్యప్ప దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కళకు జాతీయ గుర్తింపు కల్పించాలి

*కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం డిమాండ్.*





**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 17**

డప్పు కళకు జాతీయ గుర్తింపు కల్పిస్తూ, డప్పు కళాకారులను ఆదుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కొమరోలు మండలం గోపానిపల్లి గ్రామంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం డప్పు కళాకారులు సమావేశం జరిగింది. ఆ సమావేశానికి సిఐటియు నాయకులు వై సింగరయ్య అధ్యక్షత వహించగా, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ అతి ప్రాచీన కళ అయిన డప్పుకు జాతీయ గుర్తింపు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నదని ఆయన తెలిపారు. డప్పు దరువుకు ఆదరువు అయ్యేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డప్పు కళాకారుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉదాసీనత తీరును రఘురాం విమర్శించారు. పాటకు, ఆటకు గుర్తింపునిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డప్పుకు ఎందుకు గుర్తింపుని ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు .డప్పులు వాయించేది దళితులు కావున వారి పట్ల వివక్షత చూపించడం సమంజసం కాదని పేర్కొన్నారు. కొన్ని రకాల కళాకారులకు 7000 పెన్షన్ ఇస్తుండగా, ప్రాచీన కళ డప్పు కళాకారులకు కేవలం 4000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు. డప్పు కళాకారుల వయోపరిమితిని 45 సంవత్సరాలకు తగ్గించి, పెన్షన్ 7000 రూపాయలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం గడచిపోయినా, ఇప్పటివరకు డప్పు కళాకారుల పెన్షన్ జాబితాను ఆన్లైన్లో ఉంచలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు .డప్పు కళాకారులకు ధార్మిక క్షేత్రాలలో ప్రదర్శనలకు ,ట్రస్టు బోర్డుల్లో పదవులకు అవకాశం కల్పించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు, బస్సు ,రైలు ప్రయాణాలలో రాయితీ ఇవ్వాలని, నివసించడానికి ఇల్లు ,వ్యవసాయం చేసుకోవడానికి రెండు ఎకరాల భూమిని మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డప్పు కళ అంతరించిపోకుండా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు .డప్పు కళాకారులకు 10 లక్షల రూపాయల మేర ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. డప్పు కళాకారులు సమరసిల ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోగలరని అన్నారు. అనంతరం కొమరోలు డప్పు కళాకారుల సంఘానికి 15 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డప్పు మోత దద్దరిల్లేలా జిల్లా రెండవ డప్పు మహాసభలలో అధిక సంఖ్యలో డప్పు కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ ప్రకాశం ప్రధాన కార్యదర్శి ఆవులయ్య, కెవిపిఎస్ గిద్దలూరు మండల కార్యదర్శి రాజశేఖర్ ,కొమరోలు మండల ప్రతినిధులు విజయభాస్కర్, విజయ్ ,చంద్ర ,,పుల్లయ్య, ఇమ్మా నియేల్ ,రాజేష్, దినకర్, సంతోష్ ,దానం తో పాటు మండలంలోని 10 గ్రామాల నుంచి డప్పు కళాకారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొచ్చిన్‌లో గృహ-పట్టణ పథకాలపై చర్చలు

## - కమిటీ చైర్మన్ మాగుంట



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 17**



కొచ్చిన్‌లో గృహ-పట్టణ పథకాలపై అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్.. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సోమవారం కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ పట్టణంలో కమిటీ సభ్యులతో కలసి పలు కేంద్ర పథకాల అమలుపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర గృహ - పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్థికశాఖ, కొచ్చిన్ స్మార్ట్ మిషన్ లిమిటెడ్, గ్రేటర్ కొచ్చిన్ అభివృద్ధి అధారిటీ, కొచ్చిన్ మునిసిపల్ కార్పొరేషన్, కొచ్చి మెట్రో రైల్ లిమిటెడ్, స్టేట్ బ్యాంకు, కెనర బ్యాంకు, హడ్కో తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కేరళ రాష్ట్రంలో స్వచ్ఛ భారత్ మిషన్ - అర్బన్, అమృత్, పి.యం.ఆవాస్. యోజన, పి.యం.ఎస్.వి.ఏ.నిధి, నుడం, పి.యం. ఈ-బస్ సేవ తదితర పథకాలు.. కార్యక్రమాల పనితీరు, పురోగతి గురించి సమావేశంలో వారితో కమిటీ సభ్యులు చర్చలు జరిపారు. ఈ చర్చలలో ప్రతినిధులు కోరిన సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని మాగుంట శ్రీనివాసులురెడ్డి వారికి తెలియజేశారు.

## నారాయణస్వామి దేవస్థానంలో కోలాట ప్రదర్శన సందడి

**భక్తుల్ని అలరించిన సాంస్కృతిక వేదిక**





**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 17**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం కార్తీక మాసోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతున్నాయి. మహా పుష్పయాగం సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమం కోలాటం భక్తులను మంత్ర ముగ్ధులను చేశాయి.ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించిన కోలాట ప్రదర్శన భక్తుల నుంచి విశేష స్పందన లభించింది.రంగురంగుల దుస్తులతో, లయబద్ధంగా చప్పుళ్లను కొడుతూ ప్రదర్శించిన కోలాట ప్రదక్షిణను చూసి భక్తులు ప్రశంసల వర్షం కురిపించారు.పుష్పాలతో అలంకరించబడిన దేవాలయ వాతావరణం, భజనల శోభ, అబ్బురపరిచే కోలాటం భక్తులతో కిటకిటలాడింది. స్థానిక కళా బృందం అందించిన ఈ ప్రదర్శనను చూసి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆనందోత్సాహాలతో కోలాట ప్రదర్శన కళాకారులను అభినందించారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు.

## మలినేని విద్యార్థినులకు ఉద్యోగాలు



**సింగరాయకొండ పెన్ పవర్, నవంబర్ 17**

స్థానిక మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదివే విద్యార్థినిలు గత రెండు రోజులుగా స్టాట్స్ పెరఫామ్ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలలో ఏడుగురు ఎంపికయ్యారు అని మలినేని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు తెలిపారు.కే. వైష్ణవి, వై. పల్లవి, షేక్ షబానా, పి.లక్ష్మి సాత్విక, బి.భాగ్యలక్ష్మి, కె. లక్ష్మీవైష్ణవి, ఎస్. వాసవి లో ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళు ్ళ మాట్లాడుతూ ఇలాంటి రెసిషన్ కాలంలో కూడా వీరు ఉద్యోగాలు సాధించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. డైరెక్టర్ డాక్టర్ గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ ఇప్పటికే21 (30శాతం)మంది క్యాంపస్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఇంకా నాలుగు ఐదు కంపెనీలు రావాల్సి ఉందనిఅన్నారు. వైస్ ప్రిన్సిపల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇంకా ఎక్కువమంది ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందని చెప్పారు. టీ పి ఓ స్రవంతి మాట్లాడుతూ వీరందరికీ మూడు లక్షల ప్యాకేజీ ఉంటుందని తెలిపారు. ఇంచార్జ్ హెచ్ ఓ డి నాగార్జున,ఏవో వెంకటేశ్వర్లు, వసుమతి తదితరులు ఈ విద్యార్థులందరినీ అభినందించారు.

## పొదిలిలో నేడే డయల్ యువర్ డిఎం కార్యక్రమం

**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 17,**



పొదిలిలో మంగళవారం నాడు ప్రయాణికుల సౌకర్యార్థం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ వి శంకరరావు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. తమ డిపో పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రయాణికులు, ప్రజలు రవాణా పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా, వాటిని తమ దృష్టికి తీసుకొని రావాలని డిఎం శంకరరావు కోరారు. అలాగే తమ డిపో అభివృద్ధి కోసం ప్రజలు అవసరమైన సలహాలు, సూచనలు కూడా అందజేయాలని, ఆర్టీసీ అభివృద్ధికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలని డిపో మేనేజర్ శంకరరావు సూచించారు.

# ప్రశ్నించే గళానికి వెన్నెముక..."పత్రికలు"

**మానవుని మనుగడకు అక్షరము ఆయుధం అయితే, దేశ మనుగడకు వార్తాపత్రికలు వజ్రాయుధం.**

**వార్తాపత్రికలు రెండు వైపులా పదునైన అస్త్రం. సామాన్యుడు చేతిలో ఆయుధం.**

**జర్నలిజాన్ని ఉద్యోగములా కాకుండా వృత్తిగా భావించి, విలువలతో కూడిన వృత్తి నైపుణ్యాలను పెంచుకొని సమాజాభివృద్ధిలో భాగస్వామి కావాలి.**

**లోపాలను ఎత్తి చూపడమే జర్నలిస్టుల హక్కు, బాధ్యత.. -జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూప రెడ్డి**






7,8

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 17**

ఒక దేశములో ప్రజాస్వామ్యము సక్రమంగా పనిచేస్తుందా, లేదా తెలుసుకోవాలంటే ఆ దేశంలో పత్రికారంగాన్ని పరిశీలిస్తే చాలు. పత్రికా రంగం మీద ఎటువంటి ఆంక్షలు లేకుండా పత్రికా ప్రజాస్వామ్యము అమలు అవుతుంటే ఆ దేశంలో ప్రజాస్వామ్య పాలనకు, చట్టబద్ధమైన పాలనకు డోకా లేనట్లే నని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు. పి స్వరూప రెడ్డి పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదికపై శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో స్వరూపరెడ్డి మాట్లాడుతూ. వివిధ సమస్యల పట్ల ప్రజల్లో చైతన్యం పెంచడానికి పత్రికలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా పత్రికలు కీలక పాత్ర పోషించాయని.ఇప్పుడు ఆ పాత్రను సోషల్ మీడియా పోషిస్తుంది. దేశంలో బెంగాల్ గెజిట్ తొలి పత్రికగా పేరు పొందిందని,.1835లో బ?ళ్ళారి కేంద్రంగా మద్రాసులో ప్రచురించబడిన సత్యదూత మాసపత్రిక తొలి తెలుగు పత్రిక. ఆ తరువాత హితవాది అనే వారపత్రిక ప్రచురించబడిందని. కాకినాడ నుండి కెనడియన్ బాప్టిస్టు మిషన్ ప్రచురించిన రావి అనే పత్రికలో మతవిషయాలతో పాటు వార్తలు వుండేవన్నారు. సామాజిక, భాషాభివృద్ధి ధ్యేయంగా కందుకూరి వీరేశలింగం పంతులు నడిపిన వివేకవర్ధని వార పత్రిక, దానితో పోటీగా వేంకటరత్నం పంతులు పంతులు నడిపిన ఆంధ్ర భాషా సంజీవిని తొలి అధ్యాయం మొదలైందని చెప్పవచ్చునన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 16 వ తేదిన జాతీయ పత్రికాదినోత్సవం జరుపుకుంటారు.1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్స్ మేరకు 1966 నవంబర్ 16 వ తేదిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదిన జాతీయ పత్రికా(నేషనల్ ప్రెస్ డే) దినోత్సవాన్ని జరుపుకుంటారని.ఒక దేశంలో ప్రజాస్వామ్యము సక్రమంగా పనిచేస్తున్నదీ లేనిదీ తెలుసుకోవాలంటే ఆ దేశములో పత్రికా రంగాన్ని పరిశీలిస్తే చాలు. పత్రికా రంగము మీద ఎటువంటి ఆంక్షలు లేకుండా పత్రికా స్వాతంత్ర్యము అమలవుతుంటే ఆ దేశంలో ప్రజాస్వామ్య పాలనకు, చట్టబద్దపాలనకు ఢోకాలేనట్టేనన్నారు ప్రెస్ కౌన్సిల్ పత్రికారంగాన్ని పరిశీలించటంతో పాటు వార్తల తీరుతెన్నులపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వృత్తిపరమైన అక్రమాలకు పాల్పడిన పత్రికలు, సంస్థల చర్యలను విమర్శించటం, అభిశంసించటం, చర్యలకు సిఫార్సు చేస్తుందని.అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికల్‌కు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా పత్రికా స్వేచ్ఛకు విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలు, సంఘాలకు అవార్డులను అందచేస్తున్నదని. పత్రికా స్వేచ్ఛకు అనేక దేశాలలో ముప్పువచ్చిన తరుణంలో 1997లో ఈ అవార్డును ఏర్పాటు చేశారన్నారు.కరోనా కాలంలో పత్రికా రంగం బాగా దెబ్బతిందని.ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే పత్రికలు స్వతంత్రంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ఆందోళన






**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 17**

మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల ఉపాధిని కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గిద్దలూరు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేసి గిద్దలూరు ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో కేంద్రీకృత వంటశాలలు ఏర్పాటు చేసి ఈ వంటశాల నుండి మున్సిపల్ పట్టణ, కేంద్రాలకు చుట్టూ ఉన్న పాఠశాలలకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని చూస్తుందని అన్నారు. ఈ వంటశాల గిద్దలూరు బాలుర హై స్కూల్ నందు ఏర్పాటు చేయాలని ప్రపోజల్ ఉందని అన్నారు. కేంద్రీకృత వంటశాల ఏర్పాటు చేయడంతో గ్రామీణ ప్రాంతాలలో ఉండే విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క సంఖ్య తగ్గిపోతుందని అన్నారు. కేంద్రీకృత వంటశాలల ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని నాణ్యమైన భోజనాన్ని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ద్వారా అమలు చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను 20 రూపాయలకు పెంచాలని, ప్రతి నెల మొదటి వారంలో బిల్లులు, గౌరవేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బి నరసింహులు మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకులు ఎన్ లక్ష్మీదేవి, ఏ కుమారి, టి నర్సమ్మ, కె రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి ఆర్టీఐ అధ్యక్షునిగా మన్నేపల్లి వెంకట రవికుమార్ నియామకం

**సి.ఎస్.పురం, పెన్ పవర్ నవంబర్ 17**



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సి.ఎస్.పురం మండల వైఎస్ఆర్సిపి ఆర్టీఐ అధ్యక్షునిగా మన్నేపల్లి రవికుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వెంకట రవికుమార్ మాట్లాడుతూ నమ్మకంతో నాకు బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు పాలుగుళ్ళ మల్లికార్జున్ రెడ్డి మరియు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్సిపి ఆర్టీఐ కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల సలహాలు పాటిస్తూ, పార్టీ అధిష్టానం నిర్దేశించిన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. మండల కార్యకర్తలకు అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.2029 అసెంబ్లీ ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ఘన విజయాన్ని సాధించేందుకు లక్ష్యంతో పనిచేస్తానని అన్నారు. పదవి బాధ్యతల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## పశు దాణా పంపిణీ కార్యక్రమంలో గజ్జెల కోటిరెడ్డి




**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 17**

రాష్ట్రంలో పశు పోషకుల సంక్షేమం కోసం సీఎం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో భాగంగా పశు సంవర్ధక శాఖ ద్వారా మంజూరైన పశువుల దాణాను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ సూచనల మేరకు మండల టిడిపి రైతు సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల కోటిరెడ్డి సోమవారం మండలం లోని ముండ్లపాడు గ్రామంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది సమక్షంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ రైతు, పశుపోషకుల అభివృద్ధికే ప్రాధాన్యమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ తో అందిస్తోందన్నారు. పశువులకు సరిపడ ఆహారం అందించ లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పశు పోషకులకు కొంత ఊరటగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

**సమాజ రుగ్మతలు రూపు మప డానికి**


## కవిత్వం, సాహిత్యం అవసరం



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 17**

గిద్దలూరు పురపాల సంఘం పరిధిలోని శాఖా గ్రంధాల యవారోత్స వాల్లో సోమవారం కవి సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథిగా రైల్వే శాఖ సీనియర్ కమర్షియల్ క్లర్క్ శ్రీశ్రీ కళావేదిక ప్రకాశం జిల్లా మహిళా కార్యదర్శి షేక్ షకీలా హాజరై మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు కవిత్వం సజీవంగా ఉంటుందని తెలుగు కవిత్వనికి , సాహిత్యానికి ఎలాంటి లోటురాదని ఆలోచన, చేసే శక్తి ద్వారా కవిత్వంలో స్పందించే లక్షణం సమాజ రుగ్మతలు రూపు మప డానికి కవిత్వం , సాహిత్యం ఎంతో అవ సరం అన్నారు . కవిత్రయం భారతం, పోతన రచించిన భాగవతం నేటికి మనం చదువు తూనే ఉన్నామని ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా బాల బాలికలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా వివిధ పాఠశాలల నుండి బాల బాలికలు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్ .ప్రసన్న కుమా రి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యకులు బి.రామిరెడ్డి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి జి కిషోర్ కార్యదర్శి ఎస్డి ఫరూఖ్ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి విశ్రాంత పంచాయితీ సెక్రటరీ డి. నారా యణ రెడ్డి విశ్రాంత ఉపా ధ్యాయుడు కవి జి ముసల్ రెడ్డి పాఠకులు పాల్గొన్నారు.

## రచనలు కవితలు సామజిక స్పృహ కలిగివుంటాయి



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 17**

సామజిక అంశాలనే కథవస్తువులుగా, తమదైనా రీతిలో కవులు రచించే కవితలు, రచనలు సామాజిక స్పృహ కలిగివుంటాయని,ప్రతి ఒక్కరిలో ఆలోచనలను రికేత్తిస్తాయని యం ఈ ఓ మల్లునాయక్ అన్నారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో కవులు, పద్యాలు, రచనలు, అనే అంశాలపై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అగ్గిపుల్ల, కుక్కపిల్ల సబ్బుబిల్లా, కాదేది కవితకు అనర్హం అని, మేధావి వర్గం కవులు రచించే రచనలు అందరు చదవాలని అన్నారు.ఇటీవల మరణించిన కవి అందేశ్రీ నేడుఎంతో పేరు ప్రఖ్యాతలు పొందరాని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రంధాపాలకురాలు కటికెలా ఝున్సీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 17**

చిన్నపిల్లల మీద లైంగిక వేధింపులు సాధ్యమైనంత వరకు దగ్గర బంధువుల ద్వారానో, తెలిసిన వారి ద్వారా జరుగుతాయని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేకమైన దృష్టిని పెట్టాలని జిల్లా న్యాయ సేవాధిక సంస్థ కార్యదర్శి.. సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. సోమవారం మైనంపాడు లోని ప్రభుత్వ డైట్ కళాశాలలో నిర్వహించిన ఫోక్సో యాక్ట్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కాబోయే ప్రతి ఉపాధ్యాయుడు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకు కనీస స్థాయిలో అవగాహన కల్పించాలని, ప్రభుత్వం ద్వారా జీతం పొందే ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగి అయిన ఇటువంటి ఫోక్సో నేరాలలో పాల్గొన్నట్లయితే వారికి 20 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువైన శిక్షలు కలిగి ఉంటారని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థలు కల్పించే ఉచిత న్యాయ సహాయం గురించి కూడా అవగాహన



కలగజేయాలని అన్నారు. అదేవిధంగా సరదాగా మొదలు పెట్టినటువంటి చెడు వ్యసనాలు మద్యపానానికి, ధూమపానానికి దూరంగా ఉండాలని



తద్వారా ఆరోగ్యాన్ని, ఆర్థిక పరిస్థితులను నియంత్రించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపల్ సామసుబ్బారావు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మైనంపాటి సాయికి సన్మానం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 17**

58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆవరణలో , అచ్యుతుని శ్రీనివాసరావు రచించిన సనాతన ధర్మక్షయము-కలి ధర్మమయము పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ టి .రామ్ భూపాల్ రెడ్డి పలువురు కవులు కవయిత్రులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎర్రన సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్ నిర్వాహకుల నుంచి సన్మానం స్వీకరించారు. గ్రంథాలయ ఇంచార్జ్ డిప్యూటీ లైబ్రరియన్ కాళహస్తి సంపూర్ణ, నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ, రచయిత అచ్యుతుని శ్రీనివాసరావు, 35వ డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య, సాహితీ సంస్థల అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, కుర్రా ప్రసాద్ బాబు, సింహాద్రి జ్యోతిర్మయి, యు .వి రత్నం,తదితరులు పాల్గొన్నారు.

# కందుల పుట్టినరోజు సందర్భంగా పొదిలిలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 17**

మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం నాడు పొదిలిలోని ప్రకాష్ నగర్ లో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ జరిగింది. కాకర్ల రామకృష్ణ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఇమాంస మాట్లాడుతూ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి గణనీయంగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు కూడా పాల్గొన్నారు.

# సదరన్ స్లాట్ బుకింగ్ లోని సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 17**

వికలాంగులకు మెడికల్ సర్టిఫికెట్ ధ్రువీకరించే సదరన్ క్యాంపు నవంబర్ 14 నుంచి ప్రారంభిస్తున్నట్లుగా, అర్హులైన వికలాంగులు సదరన్ క్యాంపులో స్లాట్ బుక్ చేసుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 14 తేదీ నుంచి అవకాశం కల్పించింది. కానీ మార్కాపురం డివిజన్లోని ఏ ఒక్క సచివాలయంలో కూడా సర్వర్ పనిచేయని కారణంగా సదరన్ క్యాంప్లో వికలాంగులకు స్లాట్ బుకింగ్ కావడం లేదని వెంటనే సదరన్ క్యాంపు స్లాట్ బుకింగ్ లో ఏర్పడినటువంటి సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, వికలాంగులకు అసౌకర్యంగా ఉన్న స్లాట్ బుకింగ్ ను వెంటనే బుక్ చేయాలని కోరుతూ ఈరోజు పెద్ద దోర్నాల మండల తాసిల్దార్ అశోక్ రెడ్డి గారికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేరుకు మాత్రమే సదరన్ క్యాంప్ ప్రారంభించిందని కానీ సర్వర్ ఏ ఒక్క మండలంలో కూడా పనిచేయడం లేదని, ఫలితంగా వికలాంగులు స్లాట్ బుకింగ్ కొరకు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారే కానీ ఇప్పటికీ ఒక్క మండలంలో కూడా ఒక్క స్లాట్ కూడా బుక్ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్లాట్ బుకింగ్ లో సాంకేతిక సమస్యలు వెంటనే పరిష్కరించి, వికలాంగులకు సదరన్



క్యాంపు ద్వారా మెడికల్ సర్టిఫికెట్ అందజేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పెద్దోర్నాల మండల రైతు సంఘం కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పెద్ద దోర్నాల సిఐటియు నాయకులు పానుగంటి పిచ్చయ్య అర్జీ అందజేసిన వారిలో ఉన్నారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి క్యాడర్, అధికారులు





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ నవంబర్ 17**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే నివాసం వద్ద టిడిపి నాయకులు, అధికారులు, ఆయన అభిమానులు కలసి ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యుడైనని వారి కోసం ఏమైనా చేయడానికి సిద్ధమని అన్నారు. నాలో ప్రాణం ఉన్నంతవరకు కార్యకర్తలు కోసమే జీవిస్తానని కార్యకర్తలే నా ప్రాణం అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టించి పనిచేసి 100% స్ట్రైక్ రేట్ తో ప్రతి ఎన్నిక గెలవాలని దానికి ఇప్పటినుండే కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ముండ్లపాడులో కోటి సంతకాల సేకరణ



**సీఎసపురం, పెన్ పవర్ నవంబర్ 17**

రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరంచేయడంద్వారా పేదవిద్యార్థులకు వైద్యవిద్య, పేదలకు వైద్యం దూరంకానుందని వైఎస్సార్సీపీ మండల పంచాయతీరాజ్ విభాగం మండల అధ్యక్షుడు పులి రామచంద్రారెడ్డి అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ సోమవారం మండలంలోని ముండ్లపాడు గ్రామంలో కోటిసంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నాడు టీడీపీ పాలనలో ఒక్క మెడికల్ కళాశాలను మంజూరుచేయించలేని సీయం చంద్రబాబు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్. జగన్మోహన్ రెడ్డి మంజూరుచేయించి నిర్మాణ దశల్లో ఉన్న కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ప్రభుత్వమే వైద్యకళాశాలలను నిర్వహించాలన్నారు. విద్య, వైద్యం ప్రజలకు అందించడం కనీస భాధ్యత అని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రైవేటీకరణను ఉపసంహరించుకోకపోతే చంద్రబాబు ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతకు గురికాక తప్పదన్నారు. కార్యక్రమంలో పులి మాల్యాద్రిరెడ్డి, చెరుకూరు మస్తాన్ వలి, తోట శ్రీను, పత్తిపాటి బాల రంగాచారి, కేతి మాల్యాద్రి, సందీబోయిన బాలయ్య, పత్తిపాటి శ్రీను, పులి రామిరెడ్డి, కటారి గురుప్రసాద్, బుర్రెడ్డి. వెలుగొండారెడ్డి, దర్శి వెంకటరాజా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ విజిలెన్స్ అధికారుల

# ముమ్మర తనిఖీలు

### 32 బృందాలుగా ఏర్పడి తనిఖీలు -రూ:5.43 లక్షల అపరాధ రుసుము విధింపు.



**ఉలవపాడు, పెన్ పవర్, నవంబరు 17**

అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు టీ.హైమావతి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీపీఈ ఒంగోలు) మరియు ఏ.వీరయ్య , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కందుకూరు ఆధ్వర్యంలో సోమవారం ఉలవపాడు మండలం పరిధిలో సోమవారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మొత్తం 32 బృందాలుగా విస్తృత తనిఖీలు చేపట్టి అనేక రకాల కేసులు నమోదు చేయడమే కాకుండా 5 లక్షల 43 వేలు అపరాధ రుసుము విధించడం జరిగిందని ఏఈ ఉలవపాడు తెలిపారు. ఈ సందర్భంగా టి.హైమావతి మాట్లాడుతూ మీటర్ ఉండి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 11 మందికి 40,000 రూపాయలు, అనుమతి కన్నా అధిక కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్న ఒక్కరికి 5,000 రూపాయలు, అనుమతించిన లోడు కంటే అదనముగా విద్యుత్ వాడుతున్న 26 మందికి రూ:4,98,000 మొత్తం 38 మందికి 5 లక్షల 43 వేలు అపరాధ రుసుము విధించినట్లు వారు తెలిపారు. అక్రమ విద్యుత్ వాడకం సామాజిక నేరం, విద్యుత్ సర్వీసుల తనిఖీలు విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయన్నారు. అక్రమ విద్యుత్ వాడకం కు సంబంధించిన ఫిర్యాదులను 9440812358, 9440812359 నెంబర్ల ద్వారా పూర్తి సమాచారాన్ని నేరుగా గాని వాట్సాప్ ద్వారా గాని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.యుగంధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగరాయకొండ, పీ.సాయి బాబు ఏఈ ఉలవపాడు, సత్యనారాయణ, మీరావలి ఎల్.ఐ ఉలవపాడు, కందుకూరు, సింగరాయకొండ సబ్ డివిజన్ కు సంబంధించిన ఏడీఈ, ఏఈ లు మరియు ఇతర విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 17**

విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంట వరకు ముంగమూరు రోడ్డు సుబ్బయ్య నగర్, ఎన్ ఎస్ పి కాలువ ,మర్రిచెట్టు కాలనీ, ప్రగతి నగర్ గాంధీనగర్ ఎక్స్టెన్షన్, చంద్రయ్య నగర్, సరస్వతి శిశు మందిరం, ఎన్ జి ఓ కాలనీ 7 వ లైన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలదని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి. రంగారావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.


**CHAITANYA COLLEGE OF EDUCATION**

(Recognised by N.C.T.E. and Affiliated to Andhra Kesari University, ONGOLE)

DARIMADUGU (V), MARKAURAM (M) - 523 320,

Prakasam Dist, Andhra Pradesh

**Admission Notification for B.Ed 'A' & 'B' Category s**

Applications are invited from Eligible Candidates for Manageme Quota (Cat-B) and Cat-A left over seats (Spot Admissions) for t Academic year 2025-2026.

| | | | |
|---|---|---|---|
| Category A Seats | 75 | | Total Vacancies |
| Category B Seats | 25 | 18.11.2025 | 100+10 (E.W.S) |

Apply aiong wnıith relevant certificates copies Should submit in coll office on any working day or by online in college website/post/mail or before 15.11.2025 for selection of Candidates.

Secretary & Corresp

Cell:8309364922

**SRI CHAITANYA COLLEGE OF EDUCATION**

(Recognised by N.C.T.E. and Affiliated to Andhra Kesari University, ONGOLE)

Ongole road, Podili - 523 240.

Prakasam Dist, Andhra Pradesh

**Admission Notification for B.Ed 'A' & 'B' Category se**

Applications are invited from Eligible Candidates for Manageme Quota (Cat-B) and Cat-A left over seats (Spot Admissions) for t Academic year 2025-2026.

| | | | |
|---|---|---|---|
| Category A Seats | 75 | | Total Vacancies |
| Category B Seats | 25 | 18.11.2025 | 100+10 (E.W.S) |

Apply aiong wnıith relevant certificates copies Should submit in coll office on any working day or by online in college website/post/mail c or before 15.11.2025 for selection of Candidates.

Secretary & Correspond

Cell:8309364922

**INDIRA COLLEGE OF EDUCATION**

(Recognised by N.C.T.E. and Affiliated to Andhra Kesari University, ONGOLE)

DARIMADUGU (V), MARKAURAM (M) - 523 320,

Prakasam Dist, Andhra Pradesh

**Admission Notification for B.Ed 'A' & 'B' Category s**

Applications are invited from Eligible Candidates for Manageme Quota (Cat-B) and Cat-A left over seats (Spot Admissions) for t Academic year 2025-2026.

| | | | |
|---|---|---|---|
| Category A Seats | 75 | | Total Vacancies |
| Category B Seats | 25 | 18.11.2025 | 100+10 (E.W.S) |

Apply aiong wnıith relevant certificates copies Should submit in col office on any working day or by online in college website/post/mail or before 15.11.2025 for selection of Candidates.

Secretary & Corre

cell: 8309364922

# పొదిలిలో ఘనంగా కందుల పుట్టినరోజు వేడుకలు







**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 17**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం నాడు పొదిలిలో ఘనంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కందుల బర్తడే వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. అలాగే తెలుగుదేశానికి చెందిన ప్రముఖ నాయకులు మార్కాపురం పట్టణానికి వెళ్లి, అక్కడే ఎమ్మెల్యే కందుల స్వగృహంలో కలుసుకొని ఆయనకు శాలువలతో సత్కరించడంతోపాటు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. కందులను కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఎంపిటిసి, భాస్కర్ సతీమణి గునుపూడి మాధవి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా తదితరులు ఉన్నారు.

## 17 నుంచి డిగ్రీ స్పాట్ అండ్ మేనేజ్మెంట్ అడ్మిషన్లు ప్రారంభం

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 17**

ఒంగోలు బైపాస్ రోడ్‌లో ఉన్న శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సుల కోసం స్పాట్ మరియు మేనేజ్మెంట్ అడ్మిషన్లు నవంబర్ 17 నుండి 20 వరకు నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ శ్రీ గోరంట్ల రవికుమార్, కళాశాల డీన్ డీ. ఆంజనేయులు సంయుక్త ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్‌కు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తమ అసలు విద్యార్హతల సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరుకావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ఫీజు: రూ. 500 లు అని తెలిపారు . మేనేజ్మెంట్ లేదా స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని అధికారులు చెప్పారని తెలిపారు. బి.ఏ (హిస్టరీ), బి.కామ్ (కంప్యూటర్స్), బి.ఎస్.సి (కంప్యూటర్స్ సైన్స్), బి.ఎస్.సి (ఆక్వా కల్చర్ ), బి.ఎస్.సి (మైక్రోబయాలజీ),బి.ఎస్.సి (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులతో పాటు మరిన్ని కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత గల విద్యార్థులు వీలైనంత త్వరగా కళాశాలను సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చని డీన్ తెలిపారు.

## విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసిన పోపూరి నరేష్



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 17**

మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం నాడు మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఆయన పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాల్లో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నేతృత్వంలో తెలుగుదేశం పార్టీతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కూడా గణనీయంగా సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఇమ్మడి



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ నవంబర్ 17**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున , జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి, కంబం వెంకట రమణ, శివ సింగ్, ఫణీంద్ర, జిల్లా ప్రొగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోనలో పాములపాటి మాధవప్రసాద్ ప్రత్యేక దర్శనం



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 17**

కార్తీకమాసం సందర్భంగా జిల్లాలోని ప్రసిద్ధ శైవ పుణ్యక్షేత్రం భైరవకోనను శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ సోమవారం సందర్శించారు. అక్కడి జలపాతం ను పరిశీలించారు దేవస్థానం అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం భైరవకోన ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ముప్పాళ్ల శ్యాంసుందర్రాజు ఆలయ కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి భైరవేశ్వర స్వామి, త్రిముఖ దుర్గాదేవి, నగరేశ్వర స్వామి శివలింగాలను దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వదించి, మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించారు. దేవస్థానం తరపున శేషవస్త్రంతో మాధవప్రసాద్ ను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వైసీపీ ఆఫీసుపై దాడినీ ఖండించిన వైస్ ఎంపీపీ




**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 17**

హిందూపురంలోని వైసీపీ కార్యాలయంపై దాడి జరిగింది. ఆఫీసులోని అద్దాలతో పాటు సామాగ్రిని ధ్వంసం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి,పుల్లల చెరువు వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు స్పందిస్తూ టీడీపీ నేతలు, స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ అనుచరులే ధ్వంసం చేశారని ఆరోపించారు.ప్రజాస్వామ్యంపై జరిగిన ప్రత్యక్ష దాడిగా ఆయన అన్నారు. ఇలాంటి అనాగరిక చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆఫీసులపై దాడులు చేయటం, ఫర్నీచర్ ధ్వంసం చేయడం, అద్దాలు పగలగొట్టడం, కార్యకర్తలపై భౌతిక దాడులను రాజకీయ పార్టీలు మొదలుపెడితే అది ప్రజాస్వామ్య పతనానికి నిదర్శనమన్నారు.పోలీసులు ఎలాంటి చర్య తీసుకోకుండా పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడం మరింత ఆందోళన కలిగిస్తోంది.చంద్రబాబు నాయకత్వ మద్దతుతో టీడీపీ నేతలు, రౌడీ మూకలు హింసాత్మక చర్యల ద్వారా ప్రత్యర్థులను భయపెట్టి, రాజకీయ వ్యతిరేకతను అణచి వేయాలనే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.ప్రత్యర్థి పార్టీల ప్రాథమిక హక్కులను రక్షించలేని ప్రభుత్వానికి పాలన గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. ప్రజాస్వామ్యాన్ని, రాజకీయ స్వేచ్ఛను నమ్మే ప్రతి పౌరుడిపై ఈ దాడి జరిగినట్లే' అని ఆయన అన్నారు. వైసీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడమే కాదు అందులో ఉన్న దేవుడి విగ్రహాలను ధ్వంసం చేశారు. దేవుడనే భయం కూడా లేదు.అడ్డొచ్చిన పార్టీ కార్యకర్తలను కొట్టారని చెప్పారు. టీడీపీ వాళ్లు ఎందుకు ఇంత నీచ రాజకీయాలు చేస్తున్నారు? అని ప్రశ్నించారు. కనీసం పోలీసులు పట్టించుకోకుండా వెళ్లిపోయారని ఆరోపించారు.సిట్టింగ్ ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గంలో ఉన్నప్పుడే ఇదంతా చేశారు. బాలకృష్ణ మిమ్మల్ని ప్రశ్నిస్తే ఇలా చేస్తారా..? మీ గూండాయిజంకు, రౌడీ ఇజంకు ఎవరూ భయపడరు. మేం ప్రజా సమస్యలపై నిలదీస్తే మీరు తట్టుకోలేరా. మీ దాడులకు భయపడం, బెదరం, ఇంకా పోరాడతాం అని ఆయన స్పష్టం చేశారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**మార్కాపురం టౌన్ ఎన్ పవర్ నవంబర్ 17**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణతో కలిసి సోమవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ మొన్న సంభవించిన మొందా తుఫాన్ ప్రభావంతో అధిక వర్షాలకు పత్తి పంట దాదాపు తుడిచిపెట్టుకుపోయిందని అన్నారు. ఈ ప్రాంతంలో ఎంతో కొంత మిగిలి ఉన్న ప్రతి పంటను కొనుగోలు చేయడానికి ఈ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని చెప్పారు. పత్తి పంట లో సాధారణంగా 8 నుండి 12% తేమ ఉన్న పత్తిని కనీస మద్దతు ధరకు ప్రభుత్వం కొంటుందని అన్నారు. కానీ ఈ తుఫాను ప్రభావంతో దిగుబడి చెందిన పత్తిలో అధిక శాతం తేమ ఉందని అందువలన పత్తి తేమశాతం 18% నుండి 20% వరకు ఉన్న పత్తిని సైతం కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ కి విన్నవించారు. వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటరెడ్డి, ఆర్డీవో, మార్క్ఫెడ్ ఎండి, స్థానిక ఎమ్మార్వో, స్థానిక మార్కెట్ యార్డ్ పాలకవర్గం,తెలుగుదేశం నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కుక్క అడ్డు రావడంతో అదుపు తప్పిన మోటర్ బైక్.

### వెనుక కూర్చున్న త్రిపురాపురం గ్రామానికి చెందిన గుమ్మల్ల నందిని జారిపడి మృతి.

### కొమరోలు మండలం కత్తులవాని పల్లె బస్ స్టేజి సమీపంలో ప్రమాద సంఘటన.

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 17**



వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనానికి ఆకస్మికంగా కుక్క అడ్డు రావడంతో మోటార్ బైక్ అదుపుతప్పిన సంఘటనలో మోటార్ బైక్ వెనక కూర్చున్న మహిళ జారిపడి మృతి చెందిన సంఘటన ఆదివారం కొమరోలు మండలం నల్లగుంట్ల- కత్తులవానిపల్లి గ్రామాల మధ్య కడప -అమరావతి రహదారిపై జరిగింది. కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో ఆదివారం అంకాలమ్మ కు బోనాలు సమర్పించే తిరుణాల జరిగింది. ఆ తిరుణాలలో పాల్గొనేందుకు తమ బంధువుల ఆహ్వానం మేరకు కొమరోలు మండలం త్రిపురాపురం గ్రామానికి చెందిన గుమ్మల్ల బాల వెంకటరమణ, ఆయన భార్య గుమ్మల నందిని (25)తమ మోటర్ బైక్ పై ఆదివారం ఉదయం అల్లినగరం గ్రామానికి బయలుదేరారు. వారు తంబల్లపల్లి , నల్లగుంట్ల మీదుగా వస్తుండగా కత్తులవానిపల్లె బస్ స్టేషన్ సమీపంలో కడప- అమరావతి జాతీయ రహదారిపై వారి మోటార్ బైక్ కు ఆకస్మికంగా కుక్క అడ్డు వచ్చింది. కుక్కను తప్పించే ప్రయత్నంలో వెంకటరమణ సడన్ బ్రేక్ వేయడంతో మోటార్ బైక్ అదుపు తప్పింది. ఆ కుదుపులకు వెనుక కూర్చున్న వెంకటరమణ భార్య గుమ్మల నందిని అదుపు తప్పి జారి రోడ్డుపై పడింది. ఆ ప్రమాదంలో నందిని తలకు వెనుక వైపు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే నందిని మృతి చెందినట్లుగా ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. మృతురాలు నందిని భర్త గుమ్మల వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొమరోలు హెడ్ కానిస్టేబుల్ షేక్ అబ్దుల్ సలీం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గుమ్మల నందిని రోడ్డు ప్రమాదం లో మృతి చెందడంతో అల్లినగరంలోని ఆమె బంధువుల ఇంటిలో, గుమ్మలపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి . తిరుణాలకు వెళ్లేందుకు తనతో కలిసి సంతోషంగా ప్రయాణిస్తున్న తన భార్య నందిని కళ్ళముందే మృతి చెందడంతో బాల వెంకటరమణ తీవ్ర ఆవేదనకు గురయ్యాడు.

## ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 17**

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, ప్రతి ఫిర్యాదును సమర్థవంతంగా పరిశీలించాలంటూ జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు చికెన్ అధికారులు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు 130 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయం నందు పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా సివిల్/భూ/ఆర్థిక తగాదాలు, అత్తరింటి వేదింపులు,ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలు, చీటింగ్ మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, పొదిలి సీఐ యం.రాజేష్ కుమార్,గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, పామూరు సీఐ యం.శ్రీనివాసరావు సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞాన సంపద కేంద్రాలు గ్రంధాలయాలు

### పంచాయితీ సెక్రటరీ ఎన్.నరేష్.





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 17**

విద్యార్థులకు గ్రంథాలయాలు జ్ఞాన సంపద కేంద్రాలని, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పెంచుకోవాలని పంచాయితీ కార్యదర్శి ఎన్. నరేష్ అన్నారు. శాఖా గ్రంథాలయం గుడ్లూరు నందు గ్రంథపాలకుడు యల్.ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు కార్యచరణలో భాగంగా కవి సమ్మేళనాలు, సెమినార్లు రచయితల సందేశం సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడ్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి యన్.నరేష్ మరియు స్థానిక గుడ్ షెఫర్డ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహంకాళి ప్రసాద్ అలాగే తెలుగు ఉపాధ్యాయులు ఎన్.చంద్రశేఖర్ లు విచ్చేసి విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలిపారు. వీరు విద్యార్థులను ఉద్దేశించి తెలుగు భాష ప్రాముఖ్యతను మరియు గ్రంథాలయం ఆవశ్యకత విద్యార్థులకు ఎంతో అవసరమని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలంటే గ్రంథాలయమే ఒక్కటే మార్గమని కావున ప్రతిరోజు మీరు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించడం అయినది మధ్యాహ్నం మూడు గంటలకు క్విజ్ పోటీ నిర్వహించబడిందని గ్రంథపాలకులు ఎల్.ప్రభాకరరెడ్డి తెలియజేశారు.

# కార్తీక దీపాలతో ప్రకాశించిన భైరవకోన





**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 17**

జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మరియు పర్యాటక రంగంగా అభివృద్ధి చెందిన భైరవకోన క్షేత్రం నాలుగవ సోమవారం సందర్భంగా కార్తీక శోభతో విరాజిల్లింది కోన పరిసరాల్లో ఎక్కడ చూసినా మహిళలు కార్తీక దీపాలు వెలిగించి కార్తీక పౌర్ణమి ఘనతను చాటుకున్నారు తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో భైరవకోన క్షేత్రాన్ని సందర్శించారు జలపాతం వద్ద స్నానాలచరించి ఆ పరిసర ప్రాంతాల్లో గంగమ్మ తల్లికి కార్తీకదీపం వెలిగించి మొక్కుబడులు తీర్చుకున్నారు భక్తులు అధిక సంఖ్యలో భైరవకోనకు తరలివచ్చారు కొండకింది భాగం నుంచి భక్తులను తరలించేందుకు ప్రైవేటు వాహనాలు ఏర్పాటు చేశారు భక్తులు కాలభైరవ స్వామిని త్రిముఖ దుర్గా అమ్మవారిని శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భైరవకోనలో ఈ ఏడాది ఆలయ ప్రాంగణమంతా ప్రత్యేక పూలతో అలంకరించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జలపాతం వద్ద గాని క్యూ లైన్ లో గాని అన్ని సౌకర్యాలు కల్పించారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజు కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణారెడ్డిలు దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు పోలీసులు పటిష్టబందోబస్తు నిర్వహించారు జలపాతం వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు ముఖ్యంగా మహిళలు కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం

### ఎమ్మెల్యే కందుల స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 17**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు. సోమవారం సాయంత్రం పొదిలి పట్టణంలోని విశ్వనాధపురం సెంటర్లో పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా ఆధ్వర్యంలో కందుల పుట్టినరోజు వేడుకలను అట్టహాసంగా జరిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ తన పట్ల నాయకులు, కార్యకర్తలు చూపిస్తున్న అభిమానం, ఆప్యాయత పట్ల ఆయన సంతోషం వ్యక్తం పరిచారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలకు అన్నివేళలా వెన్నంటి ఉంటానని కందుల భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇమాంసతోపాటు తెలుగుదేశం నాయకులు కాటూరి వెంకటనారాయణ బాబు, ముళ్ళ కుద్దూస్, వీరిశెట్టి సురేష్, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ప్రముఖులు రాచపూటి నేతత్వంలో వైభవంగా ముక్కంటికి అభిషేకాలు

### - శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు దేవకి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యులు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 17**

ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ప్రకాశం జిల్లా కార్యదర్శి రాచపూటి వెంకటేశ్వర్లు నేతత్వంలో పట్టణంలోని కొట్లబజార్ లో కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శివ సన్నిధానంలో ముక్కంటికి విశేష అభిషేకాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, జాతీయ వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈసందర్భంగా పట్టణ ఆర్యవైశ్యులు దేవకి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాగిచర్ల వెంకటేశ్వర్లు, గోపిశెట్టి మహాలక్ష్మయ్య , కొత్త ప్రసాదు, కటకం సత్యనారాయణ, రాచర్ల నరేష్ , బాదం సత్యనారాయణ, ఓగ్గు చెంచులు, కారంశెట్టి సత్యనారాయణ అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా కుసుమహారనాధుల లీలా కళ్యాణ మహోత్సవము

### కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 17**

గిద్దలూరు పట్టణం నందు కార్తీక మాస చివరి సోమవార పర్వదినం సందర్భంగా పట్టణంలో వెలసిన శ్రీ కుసుమహారానాధుల లీలా కళ్యాణ మహోత్సవం ఆలయకమిటీ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ అర్చకులు చంద్రశేఖర శాస్త్రి ఆధ్వర్యంలో వేదపండితులు స్వామివారి లీలాకళ్యాణాన్ని శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు . పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు.ఈ కల్యాణ వైభోగంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు అన్నా రాంబాబుకు శేషవస్త్రంతో బహుకరించి తీర్థ, ప్రాసాదల నొసంగి వేదాశీస్సులు అందజేశారు. అంతకుముందు ఆలయకమిటీ అన్నాకు ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు.

## తాటిచెర్ల, రాజుపాలెం క్లస్టర్లలో సమీక్ష సమావేశాలు.

### వివోఏ లకు సూచనలు సలహాలు ఇచ్చిన వెలుగు సిసి మోష.



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 17**

కొమరోలు మండలం వెలుగు కార్యాలయం పరిధిలోని తాటిచెర్ల రాజుపాలెం క్లస్టర్లలో సోమవారం కమ్యూనిటీ కోఆర్డినేట్ మోష వివోలతో సమీక్ష సమావేశాన్ని వహించారు. ఆ సమావేశాలకు తాటిచెర్ల, రాజుపాలెం క్లస్టర్ల పరిధిలోని వివో ఏ లు హాజరయ్యారు. ఆ సందర్భంగా సీసీ మోష వివో బుక్స్ వెరిఫికేషన్ చేసి, స్త్రీ నిధి ,ఉన్నతి, సిఐఎఫ్ రికవరీలు ,తదితర అంశాలపై చర్చించి వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. అంతేకాక ఐబి యాక్టివిటీస్ గురించి వివోఏలకు అవగాహన కల్పించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు వివోఏలు విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలని ఆయన కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత ,ఇంటి పరిశుభ్రత ,పరిసరాల గ్రామాల పరిశుభ్రత తదితర వాటిని పాటిస్తూ గ్రామాల అభివృద్ధికి, పొదుపు సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని మోష వివో ఏ లకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆ కార్యక్రమంలో రాజుపాలెం క్లస్టర్ల పరిధిలోని వివోఏలు పాల్గొన్నారు.

## కందులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బెల్లంకొండ శ్రీనివాసరావు దంపతులు



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 17**

మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుగుదేశం నాయకులు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ శ్రీనివాసరావు, ఆయన సతీమణి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి దంపతులు తెలియజేశారు. సోమవారం నాడు ఎమ్మెల్యే కందుల బర్త్ డే సందర్భంగా మార్కాపురంలోనే ఆయన స్వగృహానికి వెళ్లి శాలువతో సత్కరించడంతోపాటు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా అదేవిధంగా స్థానిక ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ ఎం భాష కూడా నారాయణరెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గం



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ నవంబర్ 17**

మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం దారుణమని 18 బ్లాక్ వైఎస్ఆర్ సీపీ నాయకులు మండిపడ్డారు. సోమవారం మాజీ ముఖ్యమంత్రి, జగనన్న పిలుపుమేరకు, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా వెంకట రాంబాబు ఆదేశంతో 18వ బ్లాక్ ఇంచార్జ్ సయ్యద్ గఫూర్,వార్డు అధ్యక్షుడు మండ్ల శ్రీను ఆధ్వర్యంలో వార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య విద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీ ద్వారా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేదలకు వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతో జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారని, అందులో ఐదు నిర్మాణాలు పూర్తి కాగా, అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలకు రూ.5 వేల కోట్లు వ్యయం చేస్తే చాలని, ప్రభుత్వం ఆ దిశలో ఆలోచన చేయకుండా పీపీపీ పేరుతో ప్రైవేటీకరణపై ఏకపక్షం నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వెనక్కు తగ్గేంత వరకు వార్డులోని ప్రజలతో కలసి పోరాటాలు ముమ్మరంగా సాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల పిరావలి, షేక్. రహంతుల్లా,మండ్ల నరసింహ,షేక్ సద్దాం హుస్సేన్, మీడిగంటి కాశీరావు 18వ బ్లాక్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాలుగున్నారు.


## శిద్ధా సుధీర్ ను కలిసిన దొనకొండ ఆర్యవైశ్య సంఘం



**దొనకొండ నవంబర్ 17 పెన్ పవర్**

మండల; ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామతీర్థం; జరిగిన; వనభోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ కుమార్ సాగర స్వాగతం పలికిన ఆర్యవైశ్య ప్రముఖులు . దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఆర్యవైశ్యులతో కలసి వన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సభలో ఆర్యవైశు ్యలు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాళ్ళ హనుమంతరావు ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు. ఆర్యవైశ్య సంఘం మండల,జిల్లా నాయకులు,ఆర్యవైశ్య మహిళా కార్యదర్శి కనమర్లపూడి లక్ష్మి మోహన్ జనరల్ సెక్రటరీ మువ్వల శ్రీనివాసరావు. సింగం శెట్టి మల్లి సూర్య మోహన్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు శిద్ధా సుధీర్ కుమార్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో ఆశ్రమానికి పోటెత్తిన భక్తులు



**దొనకొండ నవంబర్ 17 పెన్ పవర్**

మండల కేంద్రంలో ని స్థానిక విరాట్ నగర్ లో నీ శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక మాసం కడ సోమవారం పురస్కరించుకొని శ్రీ ఆనంద ఆశ్రమంలో వెంచేసి యున్న శ్రీ గోవిందమాంబ సహిత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి శ్రీ అన్నపూర్ణ సహిత కాశి విశ్వేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు తెల్లవారుజాము నాలుగు గంటల నుండి భక్తులు కార్తీకదీపం వెలిగించి నమ్మక చమకాలతో పంచామృత అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణలు చేసి శివ అష్టోత్తర సహస్రనామార్చనలు ప్రత్యేక అలంకరణలు చేసి మహా నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణ చేశారు వచ్చిన భక్తులకు ఆశ్రమ ప్రధాన అర్చకులు మని బాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు భైరవానంద స్వామి మాట్లాడుతూ ఆశ్రమంలో దీక్ష దారులు అందరు కలిసి ఈనెల 19వ తారీకు బుధవారం సాయంత్రం 6 గంటల నుండి రుద్రాభిషేకాలు అయ్యప్ప స్వామి అరటి మండపాలతో మహా పడిపూజ నిర్వహిస్తున్నట్టు తెలిపారు దీక్ష దారులు భక్తులు అధిక సంఖ్యలో ఈ మహా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు అల్పాహారం స్వీకరించి స్వామి దివ్య ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## నారాయణస్వామికి ఆదివారం ఆదాయం రూ.3,17,314/-




**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 17**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయం నకు ఆదివారం ఆదాయం 3,17,314 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా జమ రూ.1,02,706/- లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా జమ రూ.76,340/- లు, శాశ్వత అన్నదాన పథకం నకు విరాళం ద్వారా రూ. 1,00,204/- లు, మహా ప్రాకార నిర్మాణం నకు రూ.10,000/- లు స్వామి వారి పంచామృత అభిషేకం నకు రూ.22,064/- లు శ్రీ స్వామి వారికి శ్రీ పాద కానుకలు ద్వారా రూ.6,000 లు వచ్చినట్లు తెలిపారు. శాశ్వత అన్నదాన పథకం నకు పామూరు మండలంలోని చిలంకూరు గ్రామం నకు చెందిన మిరియం రామారావు పార్వతి దంపతులు కుమారులు వెంకట కిషోర్ బాబు 40 వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కోటి దీపోత్సవం

### భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 17**

కార్తీక మాసన పురస్కరించుకొని సోమవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చెన్నమలేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ హరి వరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ సాయినాథ మందిరంలో దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర ఆలయంలో కోటి దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయ అర్చకులు బీదర్ రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉభయ దాతలతో ప్రత్యేక ఉభయపూజలు నిర్వహించారు అనంతరం కోటి దీపోత్సవం వెలిగించడం జరిగింది ఆలయమంతా శివనామ శరణతో మారుమోగింది అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు అలాగే శ్రీ సాయినాథ మందిరంలో ఆలయ అర్చకులు బి. వీరారెడ్డి వారి దంపతులతో ఆలయ పూజారి మోహిత్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే చెన్నమల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రీ హరిహరపుత్ర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ చెన్నమల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రీ హరిహరపుత్ర స్వామి దేవాలయంలో ఆలా ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో. ఒంటరి వెంకటరమణ. బొమ్మలాపురం కాశి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జరిగింది.

## కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో రక్తదాన శిబిరం




**సి ఎస్ పురం , పెన్ పవర్ నవంబర్ 17**

సియస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం-2025 కార్యక్రమం లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఒంగోలు వారు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తాన్ని సేకరించారు.సుమారుగా 200 మందికి పైగా విద్యార్థులు రక్తదానం చేసారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ ఇంచార్జి స్టెఫి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో విజేతగా నిలిచిన అల్లినగరం విద్యార్థి షేక్ మొహమ్మద్ అయాన్

ఈనెల 16న చెన్నైలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో పాల్గొని 4వ విజేతగా నిలిచిన మహమ్మద్ అయాన్.

గతంలో రాష్ట్ర ,జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో అవార్డులు అందుకున్న అయాన్.


అయాన్ ను అభినందించిన తల్లిదండ్రులు, బంధువులు, గోల్కొండ బ్రదర్స్.

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 17**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ లాల్, స్వర్గీయ షేక్ అబ్దుల్ మునాఫ్ ల మనుమడు, షేక్ మొహమ్మద్ రఫీ ,గోల్కొండ షర్మిల బేగం ల ఏకైక కుమారుడు మొహమ్మద్ అయాన్ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ అబాకస్ పోటీలలో ప్రతిభ కనపరుస్తూ వరుస విజయాలను అందుకుంటూ, ప్రశంసలు పొందుతున్నాడు .రాష్ట్ర ,జాతీయ స్థాయిలలో నిర్వహించిన అబాకస్ పోటీలలో అవార్డులు అందుకున్న అయాన్ ఈనెల 16వ తేదీన చెన్నైలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి అబాకస్ లెవెల్ 2 పోటీలలో పాల్గొని తన ప్రతిభ కనపరిచి అంతర్జాతీయ స్థాయిలో నాలుగవ స్థానంలో నిలిచి అబాకస్ పోటీల నిర్వాహకులతో అవార్డు అందుకొని ప్రశంసలు పొందాడు. గణిత శాస్త్రంలోని పెద్ద పెద్ద సమస్యలను క్షణాలలో పరిష్కరించేందుకు అబాకస్ పరిజ్ఞానం దోహదపడుతుంది. మహమ్మద్ అయాన్ తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో బాల్యం నుంచి అబాకస్ కదిరి శిక్షణా కేంద్రం కోచ్ మాధవి నుంచి శిక్షణ పొందుతూ అబాకస్ పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. తన ఏడేళ్ల వయసులో కర్నూలు జిల్లా స్థాయిలో ఆళ్లగడ్డలో నిర్వహించిన చెస్ పోటీలలో ప్రతిభ కనబరిచిన చెస్ దిగ్గజాలను ఓడించి రెండో బహుమతికి ఎంపికై కర్నూలు జిల్లా జడ్జి చేతుల మీదుగా అవార్డును అందుకున్నాడు. తన ఎనిమిదేళ్ల వయసులో 2024 లో విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో పాల్గొని మూడవ విజేతగా నిలిచి అవార్డు పొంది పలువురితో ప్రశంసలు అందుకున్నాడు, .ఇక 2025 జూలైలో అమరావతిలో నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో పాల్గొని మూడవ విజేతగా నిలిచి అవార్డును కైవసం చేసుకున్నాడు. కాగా ఈనెల 16వ తేదీ ఆదివారం చెన్నైలోని ట్రేడ్ సెంటర్లో అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీలు నిర్వహించారు. భారత్ , అమెరికా ,ఇంగ్లాండ్, శ్రీలంక, నెదర్లాండ్ జపాన్ తదితర 15 దేశాలకు చెందిన 8,000 మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో పాల్గొన్నారు. ఆ పోటీలలో భారతదేశం తరుపున పాల్గొన్న విద్యార్థులలో ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన షేక్ మొహమ్మద్ అయాన్ ఒకడు. ఒకవైపు సంగీత వాయిద్యాలతో అబాకస్ పోటీలు నిర్వహించిన హాలు సందడిగా మారగా ,విద్యార్థులు ఏకాగ్రతతో అబాకస్ పోటీలలో పాల్గొన్నారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోటీలు



మధ్యాహ్నం వరకు కొనసాగాయి .సాయంత్రం నాలుగు గంటల నుంచి విజేతలను ఎంపిక చేసే ప్రక్రియ ప్రారంభించిన నిర్వాహకులు అనంతరం విజేతలను ప్రకటించారు. ఆ సందర్భంగా అంతర్జాతీయ స్థాయి అడ్వాన్స్ లెవెల్ 2 పోటీలలో షేక్ మొహమ్మద్ అయాన్ 4వ స్థానం పొందినట్లుగా న్యాయనిర్ణేతలు ప్రకటించారు. ఆ మేరకు మహమ్మద్ అయాన్ కు పోటీల నిర్వహకులు, న్యాయ నిర్ణీతలు అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందించి అభినందించారు. మహమ్మద్ అయాన్ అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో నాలుగో స్థానంలో నిలిచి అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకోవడం పట్ల మహమ్మద్ అయాన్ నాయనమ్మ మహబూబ్ లాల్ మహమ్మద్ అయాన్ తల్లిదండ్రులు, మొహమ్మద్ రఫీ ,షర్మిల బేగం, గోల్కొండ బ్రదర్స్ తదితర బంధుమిత్రులు అయాన్ ను అభినందనలతో ముంచెత్తారు. అంతర్జాతీయ విజేతగా నిలిచిన మహమ్మద్ అయాన్ తండ్రి షేక్ మొహమ్మద్ రఫీ ఆళ్లగడ్డ మండలం రుద్రవరంలోని మోడల్ స్కూల్లో గణితం లెక్చరర్ గా పని చేస్తుండగా, తల్లి గోల్కొండ షర్మిల బేగం రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నిర్వహించిన 2025 మెగా డీఎస్సీలో విజయం సాధించి స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు ఎంపికై ప్రస్తుతం గిద్దలూరు లోని ఏపీటి డబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ( టీజీటీ)గా పనిచేస్తున్నారు. తాను రాష్ట్ర జాతీయ స్థాయిలలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా విజేతగా నిలవడానికి తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు కదిరి అబాకస్ బ్రాంచ్ శిక్షణా కేంద్రం



కోచ్ మాధవి అందించిన శిక్షణ ఎంతో దోహదపడిందని, రాబోవు రోజులలో నిర్వహించే పోటీలలో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో ఛాంపియన్ గా నిలవాలన్నదే తన లక్ష్యమని అయాన్ తన ఆనందాన్ని తల్లిదండ్రులతో పంచుకుంటూ తెలిపాడు.

## ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో కార్తీక మాస విశేష పూజలు





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 17**

పట్టణం లోని స్థానిక పామూరు రోడ్ నందు ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాల లో కార్తీక సోమవారం సందర్భంగా సోమవారం కార్తీక మాస పూజలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిష్టతో దీపాలు వెలిగించి శివలింగాన్ని పూలతో అలంకరించి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ..కార్తీక మాసంలో దీపారాధన చేయడం వల్ల పాపాలు తొలగి పుణ్యం లభిస్తుందని,అలాగే విద్యార్థులు చిన్ననాటి నుండే ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ.. కార్తీక సోమవారాలు పరమశివునికి ప్రీతికరమైన రోజులని ఈ మాసంలో చేసే పూజలకి, దానాలకు పుణ్యం లభిస్తుందని తెలిపారు.విద్యార్థులు చిన్ననాటి నుండే దానగుణం కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్రబాబు డీన్,ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన సర్వే.





**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 17**

కుష్టు వ్యాధి పై స్థానిక సచివాలయంలో సోమవారం డాక్టర్ రవికిరణ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ గ్రామాలలో కుష్టు వ్యాధిపై అవగాహన సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తించి వారికి మందులు అందించడానికి సర్వే కొనసాగుతుందని అన్నారు. చర్మంపై తెలుపు ఎరుపు లేదా రాగి వర్ణంలో స్పర్శ లేకుండా మొద్దు బారి మచ్చలు ఉండటం, చెవులు పై బొడిపెలు కలిగి ఉండటం, నరాలలో నొప్పి తిమ్మిర్లు వంటివి ఉంటే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం సెంటర్లో మానవహారం నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యాశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**ఆరోగ్య శాఖమంత్రిని కోరిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 17**

గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కోరారు.. గిద్దలూరు పట్టణంలో ప్రభుత్వ వైద్యశాలను వంద పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేయుటకు, కొమరోలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, కంభం ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేయాలని ఇప్పటికే ప్రతిపాదనలు అందించానని అందుకు తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఎమ్మెల్యే తో పాటు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి గారు, యర్రగొండపాలెం టీడీపీ ఇన్ఛార్జ్ గూడూరి ఏరిక్సన్ బాబులు మంత్రిని కలిశారు.

## హిందూ దేవాలయాలలో ముస్లింల వ్యాపారం చట్టప్రకారం అనర్హులు

*విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఉప్పుటూరి కొండప నాయుడు*



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 17**

శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి షాపింగ్ కాంప్లెక్స్ రూముల్లో ముస్లిం వ్యక్తి వ్యాపారం చేసుకునేందుకు దేవాదాయ చట్టం ప్రకారం అనర్హుడు అని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఉప్పుటూరి కొండపనాయుడు అన్నారు. మనమందరం హిందూదేశం అయిన భారతదేశంలో నివసిస్తున్నాము ఈ దేశంలో అన్ని చట్టాలు అమలు చేయటానికి అందరూ గౌరవించే అత్యున్నతమైన రాజ్యాంగం ఉంది అని అన్నారు. ఆ రాజ్యాంగం ప్రకారమే ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి అని అన్నారు. అలా నడుచుకొని ఎడల వారు చట్టం దృష్టిలో తప్పు చేసిన వారు అవుతారు అని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ చట్టం ప్రకారం దేవాలయాల షాపుల్లో వ్యాపారం చేసుకునేందుకు హిందువులకు మాత్రమే అర్హత ఉంది. కావున శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి షాపింగ్ కాంప్లెక్స్ లో ముస్లిం లు , క్రిష్టియన్ లు వ్యాపారం చేసుకునేందుకు అర్హత లేదు అని అన్నారు. ఒకవేళ ముస్లిం లు, క్రిష్టియన్ లు తమ బినామీల ద్వారా రూముల అద్దెకి తీసుకొని తాము వ్యాపారం చేస్తానంటే మేము ఒప్పుకోము అని అన్నారు. అన్యమతస్తులకు హిందూ దేవాలయలలో ప్రవేశమే లేనప్పుడు వ్యాపారాలు ఎలా చేస్తారు అని ప్రశ్నించారు.ముస్లింల ఓట్లు అవసరం లేదా అని ఎమ్మెల్యేని బెదిరిస్తున్నారని తెలిసింది, ముస్లిం లకు దేవాదాయ చట్టం ప్రకారం షాప్ లు ఇచ్చుటకు వీలులేదని డిపార్ట్మెంట్ వారు చెప్పటాన్ని బెదిరించారు అని చెప్పడం సబబు కాదు అని అన్నారు. మీకు షాప్ ఇవ్వక పోవడము ముస్లిం లకు అన్యాయం అని చెప్పడం సబబు కాదు అని అన్నారు. కూటమి ప్రభుత్వం ముస్లిం లకు కావలసిన అవసరాలు తీర్చుచున్నదని గమనించుకోవాలి అని అన్నారు. అలాకాకుండా మీ ఇష్టం వచ్చినట్టు మీకు అన్యాయం జరిగిందని ముస్లిం ఓట్ల గురించి బెదిరింపు ధోరణి తో మాట్లాడవద్దని హితవు పలికారు. ఈ విషయాన్ని మీరు గ్రహించుకొని ముందుకు సాగితే మంచిది అని ఉప్పుటూరి కొండపనాయుడు అన్నారు.

## 9వ బ్లాకులో కోటి సంతకాల కార్యక్రమం



**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెయిన్ పవర్ నవంబర్ 17**

పట్టణంలోని తొమ్మిదవ బ్లాకులో వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. వైయస్ జగన్ పిలుపుమేరకు మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్న వెంకట రాంబాబు ఆదేశాలతో ఈ కార్యక్రమంలో నాయకులు తెలిపారు. తొమ్మిదవ బ్లాక్ ఇన్చార్జ్, కౌన్సిలర్ సిరాజ్, అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం సరైనదికాదని వారు అన్నారు. వార్డులోని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మున్వర్, అన్నపురెడ్డి శంకర్ రెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, సుభాని,వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం ఓ ఎల్ ఎక్స్‌లో అమ్మకానికి కలకలం



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 17**

గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం, గుర్తు తెలియని వ్యక్తి ఓ ఎల్ ఎక్స్ వెబ్‌సైట్‌లో అమ్మకానికి ఉంచడంతో కలకలం రేపింది. అధికార కార్యాలయ ఫోటోను ఓ ఎల్ ఎక్స్ యాప్‌లో అప్‌లోడ్ చేసి, కేవలం రూ. 20,000కు విక్రయిస్తున్నట్లు వివరాలు ఇవ్వడం గమనార్హం. ఈ ప్రకటన గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఘటనపై అధికారులు అప్రమత్తమై విచారణకు ఆదేశాలు జారీ చేశారు. గిద్దలూరు తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనపై అధికార వర్గాలు స్పందించేందుకు నిరాకరించగా, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడించే అవకాశముందని సమాచారం. గుర్తింపు కోసం పోలీసులు ఓ ఎల్ ఎక్స్ యాప్‌లో ఇచ్చిన సమాచారం ఆధారంగా టెక్నికల్ ట్రేసింగ్ చేపట్టారు.

## రామాపురం సొసైటీద్వారా ఎరువుల పంపిణీ



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 17**

రామాపురం సొసైటీ ద్వారా ఆదివారం నాడు మేడం వారి పల్లి గ్రామంలో ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మార్క్ఫెడ్ ద్వారా యూరియా డి ఏ పి మరియు 20 .20.0. 13 ఎరువులను సొసైటీ ద్వారా రైతులకు ఎంఆర్పి ధరలకే సరఫరా చేయనున్నామని రామాపురం పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ భవనం పుల్లారెడ్డి రైతులకు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ అవసరమైన ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు సకాలంలో ఎరువులు మార్క్ఫెడ్ ద్వారా అందజేయడానికి మేము కృషి చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుడిమెట్ట సర్పంచ్ కాశి రెడ్డి ఈశ్వర్ రెడ్డి సొసైటీ సీఈఓ అంజి బాబు అగ్రికల్చర్ అసిస్టెంట్లు రమేష్ రామేశ్వరి నందిని రైతులు పాల్గొన్నారు.

## పేకాట జూదరుల అరెస్టు -జూదరుల నుండి లక్ష 35 వేలు స్వాధీనం

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 17**

గిద్దలూరు మండలం గిద్దలూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పేకాట ఆడుతున్న శిబిరం పై అర్బన్ సీఐ సురేష , సిబ్బంది ఆదివారం సాయంత్రం దాడి నిర్వహించారు. ఆసమయంలో 6 మంది పేకాటాజూదం అడుతుండగా వారిని అరెస్ట్ చేసి వారి నుంచి 1,35,000 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు .ఈసందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ



పేకాటాజూదం , మద్యం సేవించి వాహనాలు నడపటం, మట్కా, మైనర్లకు వాహనాలు ఇచ్చి నడిపించే వాటిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలపై తమకు సమాచారం అందిస్తే వారి పేర్లు గోప్యన్గా ఉంచి జూదరులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB